LV Prasad Eye Institute

standard chartered

పత్రికా ప్రకటన

# సిద్దిపేటలో అధునాతన ప్రాథమిక నేత్ర సంరక్షణా కేంద్రాన్ని ప్రారంభించిన ఎల్విపిఇఐ-స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్

*ముఖ్యాంశాలు*

- స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్ (ఎస్సిబి), ఇండియా భాగస్వామ్యంతో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) సిద్దిపేట జిల్లా కొహెడ గ్రామంలో ఒక సాంకేతిక-సమర్థిత ప్రాథమిక నేత్ర సంరక్షణా కేంద్రాన్ని ప్రారంభించింది.
- ప్రాథమిక నేత్ర సంరక్షణకు అదనంగా, కేంద్రం రోగనిర్ధారణలు మరియు టెలీఆప్థల్మాలజీ సేవలను రోగులకు ఉచితంగా అందిస్తున్నది.
- ఇది రోగులకు మరియు సమాజానికి పరోక్షంగా గణనీయమైన ఆదా చేయగలదని భావిస్తున్నారు.
- స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్ భాగస్వామ్యంతో కేవలం సిద్దిపేటలోనే ఉన్న 8 కేంద్రాలతోసహా తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ మరియు ఒడిషాలలో ఎల్విపిఇఐ 36 సాంకేతిక-సమర్థిత ప్రాథమిక నేత్ర సంరక్షణా కేంద్రాలను కలిగి ఉన్నది; 2024 మార్చినాటికి మొత్తం 63 ఆధునిక దృష్టి కేంద్రాలకు ప్రణాళిక ఉన్నది.
- ఎల్విపిఇఐ ప్రాథమిక నేత్ర సంరక్షణా వ్యవస్థ తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ మరియు ఒడిషాలలో 65 సాంకేతిక-సమర్థిత ప్రాథమిక నేత్ర సంరక్షణా కేంద్రాలతోసహా 236 కేంద్రాలతో విస్తరించి ఉన్నది.

**సిద్దిపేట/హైదరాబాద్, అక్టోబర్ 12, 2022:** స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్, ఇండియా భాగస్వామ్యంతో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ 2022 అక్టోబర్ 12వ తేదీన సిద్దిపేట జిల్లా కొహెడ గ్రామంలో ఒక సాంకేతిక-సమర్థిత ప్రాథమిక నేత్ర సంరక్షణా కేంద్రాన్ని ప్రారంభించింది. ప్రారంభోత్సవంలో స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్, ఇండియా సస్టైనబిలిటీ విభాగాధిపతి కరుణ భాటియా, ఎల్విపిఇఐ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు డా ప్రశాంత్ గర్గ్ మరియు స్థానిక ప్రముఖులు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

ఈ ప్రారంభంతో, ఎల్విపిఇఐ మరియు స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంకులకు తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ మరియు ఒడిషాలలో 36 సాంకేతిక-సమర్థిత ప్రాథమిక నేత్ర సంరక్షణా కేంద్రాలున్నాయి. ఇప్పటివరకూ ఈ కేంద్రాలలో 1.12 లక్షలమంది అందుబాటులో ఉన్న సేవలను ఉపయోగించుకుని లబ్ది పొందారు. 2024 మార్చినాటికి మొత్తం 63 ఆధునిక దృష్టి కేంద్రాలకు ప్రణాళిక ఉన్నది.

ప్రాథమిక నేత్ర సంరక్షణా కేంద్రాల (దృష్టి కేంద్రాలు) భావన దాదాపు 25 సంవత్సరాల క్రితం ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన కేంద్రం అభివృద్ధి చేసిన ఒక వినూత్న నేత్ర సంరక్షణ సేవా పంపిణీ నమూనా. దృష్టి కేంద్రం ప్రాథమిక లక్ష్యం సాధారణ అంధత్వ కంటి సమస్యలను గుర్తించడం, దృష్టి తీక్షణత దోషాలను సరిచేయడం మరియు క్లిష్టమైన కేసులను పై శ్రేణి కేంద్రాలకు సముచితంగా రెఫర్ చేయడంతోసహా మౌలిక నేత్ర సంరక్షణ అందించడం. ఎల్విపిఇఐ 2019లో

LV Prasad Eye Institute

standard chartered

స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్ భాగస్వామ్యంతో, వారి 'సీయింగ్ ఈజ్ బిలీవింగ్' కార్యక్రమంలో భాగంగా సాంకేతిక-సమర్థిత దృష్టి కేంద్రాలను ప్రవేశపెట్టింది. ప్రాథమిక నేత్ర సంరక్షణకు అదనంగా వివిధ సాంకేతిక పరికరాలను కలిగిన ఈ కేంద్రాలు రోగనిర్ధారణ మరియు టెలీఆఫ్తల్మాలజీ సేవలను అందిస్తాయి. ఎల్విపిఇఐ ప్రాథమిక నేత్ర సంరక్షణా వ్యవస్థ తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ మరియు ఒడిషాలలో 65 సాంకేతిక-సమర్థిత ప్రాథమిక నేత్ర సంరక్షణా కేంద్రాలతోసహా 236 కేంద్రాలతో విస్తరించి ఉన్నది.

"కొహెడలోని కేంద్రం స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్, ఇండియా భాగస్వామ్యంతో సిద్ధిపేటలో స్థాపించిన ఎల్విపిఇఐ ఎనిమిదవ సాంకేతిక-సమర్థిత ప్రాథమిక నేత్ర సంరక్షణా కేంద్రం. ఈ కేంద్రాలలో ప్రతి ఒక్క కేంద్రం సంవత్సరానికి 2500 రోగులకు పరీక్ష చేస్తుందని భావిస్తున్నారు. కేంద్రంలో అందుబాటులో ఉన్న అధిక సేవలవలన ఆధునిక సంరక్షణకొరకు ద్వితీయ మరియు తృతీయ శ్రేణి కేంద్రాలకు రెఫరల్ శాతం 20% కు తగ్గుతుందని భావిస్తున్నారు. ఇది రోగులకు మరియు సమాజానికి పరోక్షంగా గణనీయమైన ఆదా చేస్తుంది," అన్నారు **డా ప్రశాంత్ గర్గ్, ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ.**

"స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్, ఇండియా ఎల్విపిఇఐ ప్రాథమిక నేత్ర సంరక్షణ పంపిణీ నమూనాను పటిష్టం చేయడంద్వారా నాణ్యమైన నేత్ర సంరక్షణా సేవలను సమాజం ముంగిటికి తీసుకురావడంలో ఒక అంతర్గత భూమికను పోషించింది. వారి సమర్థనకై బ్యాంకుకు మేము కృతజ్ఞులం," అనికూడా అన్నారు **డా గర్గ్.**

"బ్యాంక్ 'సీయింగ్ ఈజ్ బిలీవింగ్' కార్యక్రమంలో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థతో కొనసాగుతున్న ఈ అనుబంధం ఒక గణనీయమైన భాగం. సాంకేతికత విస్తృత ఉపయోగంతో ఎల్విపిఇఐ వినూత్న నేత్ర సంరక్షణ నమూనా ఫలితంగా రోగులకు గణనీయమైన ఆదా అవుతుంది. స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్ మరియు ఎల్విపిఇఐ మద్దతు పొందుతున్న ప్రస్తుత 35 దృష్టి కేంద్రాలు 1.75 మిలియన్ జనాభాను కవర్ చేస్తున్నాయి. అవసరమున్న మారుమూల ప్రాంతాలలో మరిన్ని ఇటువంటి దృష్టి కేంద్రాలను నెలకొల్పడంలో మేము ఇచ్చే మద్దతుతో రాబోయే ఆర్థిక సంవత్సరం చివరకు ఈ కవరేజ్ ద్విగుణం అవుతుందని మేము భావిస్తున్నాము. ఇప్పుడు ఉన్న కేంద్రాలను నిర్వహిస్తున్న విజన్ టెక్నీషియన్లలో 63% మహిళలు అవడంవలన మహిళా ఉపాధిపై దృష్టి సారించబడుతుంది," అన్నారు కరుణా భాటియా, హెడ్ ఆఫ్ సస్టైనబిలిటీ, స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్, ఇండియా.

"ఇప్పటివరకూ సీయింగ్ ఈజ్ బిలీవింగ్ క్రింద బ్యాంక్ భారతదేశంలోని 22 రాష్ట్రాలలో 400 దృష్టి కేంద్రాల మా వ్యవస్థద్వారా 15 మిలియన్ జనాభాను చేరుకున్నది, 3.50 మిలియన్ శుక్ల శస్త్రచికిత్సలు చేసింది. ఈ కేంద్రాలలో 35 భావితర దృష్టి కేంద్రాలున్నాయి," అనికూడా ఆవిడ అన్నారు.

**కొహెడలోని సాంకేతిక-సమర్ధిత ప్రాథమిక నేత్ర సంరక్షణా కేంద్రంగురించిన వివరాలు**

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థనుంచి శిక్షణ పొందిన ఒక విజన్ టెక్నీషియన్ నిర్వహిస్తున్న ఈ కేంద్రం ఈ క్రింది సేవలను ఉచితంగా అందిస్తున్నది:

- వ్యాకోచింప చేయకుండా సమగ్ర కంటి పరీక్ష
- గ్లకోమా మరియు రెటీనా సంబంధిత కంటి సమస్యల నిర్ధారణ
- టెలీఆఫ్థల్మాలజీ – రోగి మరియు ఎల్విపిఇఐ హైదరాబాద్ ప్రాంగణంలోని స్పెషాలిటీ డాక్టర్ మధ్య ప్రత్యక్ష విడియో సంప్రదింపు
- వైద్య లేదా శస్త్రచికిత్స జోక్యాలకొరకు అంధత్వానికి దారితీసే కంటి సమస్యలున్న రోగులను సిద్ధిపేటలోని ఎల్విపిఇఐ ద్వితీయ శ్రేణి కేంద్రానికి (కృష్ణ సింధూర ఐ సెంటర్) సూచించడం.

కేంద్రం ఈ క్రిందివాటిలో క్రియాశీల పాత్ర పోషిస్తుందికూడా:

- దృష్టి తీక్షణత సంబంధిత దృష్టి వైకల్యం మరియు అంధత్వాల గురించి అవగాహన పెంచడం
- అవసరమున్న వారందరికీ సరసమైన ధర కళ్ళద్దాల అందుబాటుని మెరుగుపరచడం
- పాఠశాలలు/పంచాయతీలు/పొరుగు స్వచ్ఛంద సంస్థలతో అనుసంధానం చేయడం మరియు కంటిపరీక్షా కార్యక్రమాలు నిర్వహించడం

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 260+ కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 41 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.

**స్టాండర్డ్ ఛార్టర్డ్, ఇండియా:**

స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్ భారతదేశంలో 1858 నుంచి పనిచేస్తున్నది మరియు 42 పట్టణాలలో 100 శాఖల వ్యవస్థ ఉన్నది. కీలక వ్యాపార విభాగాలలో కార్పొరేట్, వాణిజ్య మరియు సంస్థాగత బ్యాంకింగ్, అలాగే వినియోగదారు, ప్రైవేట్ మరియు వ్యాపార బ్యాంకింగ్ ఉన్నాయి. మరింత సమాచారానికి, https://www.sc.com/in/ సందర్శించండి.

ప్రపంచవ్యాప్తంగా, మేము ఒక ప్రముఖ అంతర్జాతీయ బ్యాంకింగ్ సమూహం. ప్రపంచంలోని అత్యంత గతిశీల విపణులలోని 59లో మేము ఉనికిని కలిగి ఉన్నాము మరియు మరో 83లో వినియోగదారులకు సేవలందిస్తున్నాము. మా ప్రత్యేక వైవిధ్యం ద్వారా వాణిజ్యం మరియు అభివృద్ధిని అందించడమే మా ఉద్దేశ్యం మరియు మా బ్రాండ్ వాగ్దానంలో మా వారసత్వం మరియు విలువలు వ్యక్తీకరించబడ్డాయి.

లండన్ మరియు హాంకాంగ్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో స్టాండర్డ్ చార్టర్డ్ పిఎల్సి జాబితా చేయబడింది. మరిన్ని కథనాలు మరియు నిపుణుల అభిప్రాయాల కోసం దయచేసి sc.comలో Insights సందర్శించండి. ట్విట్టర్, లింక్డ్ ఇన్ మరియు ఫేస్ బుక్ లో స్టాండర్డ్ చార్టర్డ్‌ని అనుసరించండి.